# కేంద్ర బొగ్గు శాఖ కార్యదర్శి అమృత లాల్ మీనాతో ఎకో పార్క్ పనులు శంకుస్థాపన





(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఫిబ్రవరి17) శనివారం శ్రీరాంపూర్ ఏరియా శ్రీరాంపూర్ ఉపరితల గని ప్రాంగణంలో కేంద్ర బొగ్గు శాఖ కార్యదర్శి అమ్రిత్ లాల్ మీనా సంస్థ ఛైర్మన్ మరియు ఎండి ఎన్.బలరామ్ సంస్థ డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు(ఈ అండ్ ఎం), శ్రీ ఎన్ వి కె శ్రీనివాస్ (ఆపరేషన్స్ మరియు పర్సనల్), జి వెంకటేశ్వర్ రెడ్డి ( ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్), AITUC అధ్యక్షులు సీతారామయ్య శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి సంజీవరెడ్డి జీఎం(కో ఆర్డినేషన్) ఎం.సురేష్ మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియాలో ఎకో పార్క్ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఉపరితల బొగ్గు గని ఆవరణంలో మొక్కలను నాటారు. అనంతరం శ్రీరాంపూర్ సింగరేణి ఉపరితల గని ఆవరణంలో ఏర్పాటు చేసిన సింగరేణి ఎకో పార్క్ పనులను ప్రారంభించారు. సింగరేణి సంస్థలో సింగరేణి పై ఆధారపడి చాలామంది నివాసిస్తున్నారని, ఆహ్లాదాన్ని పంచేందుకు సింగరేణి ఏర్పాటు చేసిన పార్కులు ఎంతగానో ఉపయోగపడతాయని కేంద్ర బొగ్గు గనుల మంత్రిత్వ శాఖ కార్యదర్శి అమృత్ లాల్ మీనా అన్నారు. ఉదయం, సాయంత్రం వ్యాయామాలు చేసుకునేందుకు పార్కులో అన్ని ఏర్పాట్లు చేస్తారని తెలిపారు. సింగరేణి ఉత్పత్తి చేసిన బొగ్గుతో విద్యుత్తు ఉత్పత్తి కేంద్రాలను సైతం ఏర్పాటు చేసిందని, దేశంలో విద్యుత్ వినియోగం రోజురోజుకు పెరుగుతుందని సోలార్, జల విద్యుత్ ఉత్పత్తి చేయాలని సూచించారు. ఈ ఏడాదిలోపు ఇకో పార్కు శ్రీరాంపూర్ ఏరియాలోని కార్మికులకు ఉపయోగంలోకి వస్తుందని తెలిపారు. ఇకో పార్కు లో ముఖ్య అతిథులు మొక్కలను నాటి పర్యవరణానికి మొక్కలు ఎంతో ఆవశ్యకమని తెలియజేశారు. అలాగే ఉపరితల గని వ్యూ పాయింట్ వద్దకు వెళ్లి బొగ్గు ఉత్పత్తి చేస్తున్న పని ప్రదేశాలను ప్రత్యక్షంగా పరిశీలించడం జరిగింది.

## జిల్లా రవాణా శాఖ అధికారిగా కె శ్రీనివాస రెడ్డి బాధ్యతల స్వీకరణ



కామారెడ్డి బ్యూరో ఫిబ్రవరి 17 వాయిస్ టుడే: కామారెడ్డి జిల్లా రవాణాశాఖ అధికారిగా కే శ్రీనివాస్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ డిటిఓగా పనిచేసిన, కామారెడ్డి జిల్లా రవాణాశాఖాధికారిణి డాక్టర్ ఎన్ వాణి ట్రాన్స్ ఫర్‌లో భాగంగా ఉప్పల్ కు బదిలీ అయ్యారు. జిల్లా రవాణా శాఖ అధికారిగా కామారెడ్డి డి టి ఓ గా కె శ్రీనివాస రెడ్డి ని ప్రభుత్వం నియమించింది.

## లక్షాధికారి దీదీపై అవగాహన సదస్సు



కామారెడ్డి బ్యూరో ఫిబ్రవరి 17 వాయిస్ టుడేటుడే: కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఐకెపి భవనంలో వివో లకు లక్షాధికారి దీదీ పై అవగాహన సదస్సు ఏర్పాటుచేసి శిక్షణ తరగతులను నిర్వహించారు. డిపిఎం వాకుల, ఏపీఎం రాజిరెడ్డి, మోహిజ్, రాజేందర్ లు కామారెడ్డి, సదాశివ నగర్ వి ఏ ఓ రెండు రోజుల శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా డీపీఎం వకుల మాట్లాడుతూ లక్షాధికారి దీదీ కావాలన్నా ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని, గ్రామస్థాయిలో ప్రతి ఒక్కరు, మహిళ లక్షాధికారి కావడమే ఈ ప్రాజెక్టు లక్ష్యమని అన్నారు.

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

చేవెళ్ల...ఫిబ్రవరి 17(వాయిస్ టుడే) శంకర్ పల్లిమున్సిపల్ పరిధిలో వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన శంకర్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శంకర్ పల్లి మున్సిపల్ ఫతేపూర్ కు చెందిన హన్మగల రవీందర్ (38)తండ్రి చంద్రయ్య శుక్రవారం నాడు ఇంట్లో నుండి బయటకు వెళ్లి మళ్లీ ఇంటికి తిరిగి రాలేదు... శనివారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో ఫతేపూర్ బ్రిడ్జి కింద గల గ్యాస్ పైప్ లైన్ గుంతలో రవీందర్ శవం లభించినది... ఈ విషయం మీద కేసు నమోదు చేసుకొని.... దర్యాప్తు చేపట్టినారు..

## ఒకరి ఆత్మహత్య

కామారెడ్డి బ్యూరో ఫిబ్రవరి 13 వాయిస్ టుడే: కామారెడ్డి విద్యుత్ నగర్ కాలనీ చెందిన కుసుమ కిరణ్ కుమార్, తండ్రి పేరు లక్ష్మీపతి, వయసు 35 సంవత్సరాలు అనే వ్యక్తికి ఆరు సంవత్సరాల కిందట పల్లవి అనే ఆమెతో వివాహం జరగగా, వారికి ఒక బాబు, ఒక పాప సంతానంగా ఉన్నారు. గత ఆరు నెలల కిందట పల్లవి తన ఇద్దరు పిల్లలు తీసుకొని భార్యాభర్తల మధ్యలో జరిగిన చిన్న గొడవ విషయంలో వాళ్ల పుట్టింటికి వెళ్ళగా, ఆ విషయాన్ని మనసులో ఉంచుకొని తేదీ 16-2-2024 న రాత్రి సమయంలో కిరణ్ కుమార్ తన ఇంట్లో గల సీలింగ్ కు చీరతో ఉరివేసుకొని చనిపోయినాడు. ఈ విషయంపై కిరణ్ కుమార్ తండ్రి లక్ష్మీపతి ఇచ్చిన దరఖాస్తు పై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించినట్లు సిఐ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.

## బొగ్గు రవాణాలో రికార్డుల పరంపరను కొనసాగిస్తున్న కొత్తగూడెం ఏరియా



(కొత్తగూడెం భద్రాద్రి, వాయిస్ టుడే ఫిబ్రవరి17) 15.02.2024 నాటికి కొత్తగూడెం ఏరియాలో బొగ్గు రవాణా రైలు మార్గం ద్వారా 2,710 రేకుల బొగ్గు రవాణా చేయడం జరిగింది తద్వారా గత ఆర్థిక సంవత్సరం 2022-23 మొత్తంలో రైలు మార్గం ద్వారా 2,702 రేకుల బొగ్గు రవాణాను 45 రోజుల ముందుగానే అధిగమించడం జరిగింది. ఈ రికార్డు బొగ్గు రవాణాలో ప్రధానంగా జే.వి.ఆర్ సి.హెచ్.పి నుండి 2,200 రేకుల బొగ్గు రవాణా జరగగా ఆర్.సి.హెచ్.పి నుండి 510 రేకుల బొగ్గు రవాణా చేసి ఇప్పటివరకు మొత్తం 2,710 రేకుల బొగ్గు రవాణా చేయడం జరిగింది. ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు మాట్లాడుతూ ఈ స్థాయిలో బొగ్గు రవాణా రికార్డును సాధించడంలో భాగస్తులు అయినటువంటి ఉద్యోగులకు, అధికారులకు మరియు యూనియన్ ప్రతినిధులందరికీ ప్రత్యేక అభినందనలు తెలియజేయడం జరిగింది అలాగే ఇదే స్ఫూర్తితో ఈ ఆర్థిక సంవత్సరంలో రోజులు కూడా బొగ్గు రవాణా చేసినట్లయితే ఆర్థిక సంవత్సరం 2019-20 లో అత్యధికంగా బొగ్గు రవాణా 2,752ను కూడా అధిగమించవచ్చని ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా జిఎం రక్షణతో ఈ యొక్క బొగ్గు రవాణాను చేసి సింగరేణిలోనే కొత్తగూడెం ఏరియాను బొగ్గు రవాణాలో మొదటి స్థానంలో ఉండేలా మరియు ఇదేవిధంగా రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి మరియు రవాణా సాదించి కంపెనీ పురోగాభివృదికి కృషిచేయాలని పత్రిక ప్రకటన ద్వారా తెలియజేయడం జరిగింది.

## నవాబు పేట్ మండల ఆర్ఎంపి వైద్య విజ్ఞాన అవగాహన సదస్సు

వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా (ఫిబ్రవరి 17) నవాబు పేట్ మండలం లో పాలు గ్రామీణ వైద్యులు సేవలందిస్తున్న ఆర్ఎంపి శనివారం ఉదయం 11 గంటలకు వైద్య విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి డాక్టర్ వివేక్ , హాజరయ్యారు శ్యామూల్ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ మార్కెటింగ్ మేనేజర్ ఆంజనేయులు, జిల్లా అధ్యక్షులు శ్రావణ్ కుమార్, జిల్లా కమిటీ సభ్యులు మరియు నవాబుపేట మండల్ ఆర్ఎంపీ సంఘం అధ్యక్షుడు శివకుమార్, ఉపాధ్యక్షులు, తారా సింగ్, కార్యదర్శి డాక్టర్ మీనాక్షి, మండల ఆర్ఎంపీ సంఘం సభ్యులు ఈ కార్యక్రమానికి పాల్గొన్నారు



## సెయింట్ థామస్ హైస్కూల్లో ఘనంగా ఫ్రూట్స్ వెజిటేబుల్స్ డే



నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే 17ఫిబ్రవరి: నిర్మల్ జిల్లా లోని సెయింట్ థామస్ స్కూల్లో ఏర్పాటు సమావేశంలో మాట్లాడుతూ విద్యార్థులకు సామాజిక స్పృహ చాలా అవసరమని, వాటిలోని విషయాలను విద్యార్థులకు సమగ్రంగా తెలియజేయడం ద్వారా విషయాలలో పట్టు సాధిస్తారని పాఠశాల ప్రిన్సిపాల్ అన్నారు. స్థానిక సెయింట్ థామస్ హైస్కూల్లో ఫ్రూట్స్ - వెజిటేబుల్స్ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు బాల్యం నుండే పలు అంశాలను తెలియపర్చాలని, వాటిలో పట్టు సాధించే విధంగా ప్రోత్సాహాన్ని అందించి ముందంజలో ఉండాలని కోరారు. విద్యార్థులు పండ్లు,కూరగాయలతో ప్రదర్శించినటువంటి దృశ్యాలు అందరిని అలరించాయి. ప్రీ ప్రైమరీ పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులకు అన్ని విషయాల పట్ల ప్రత్యేకంగా సమాజంలో అవలంభిస్తున్న పలు విధానాల పట్ల విసృతంగా అవగాహన కల్పించి వాటిలో పట్టును సాధించే విధంగా ప్రేరేపించాలని వివిధ విషయాల సంభందిత ఉపాధ్యాయులకు చెప్పారు. పాఠశాలలో విద్యార్థులకు పలు విషయాలను విశ్లేష్నాత్మకంగా తెలియపర్చడంలో చాలా సృజనాత్మకంగా ఉండాలని కోరారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడమే ప్రధాన లక్ష్యంగా ముందుకు కొనసాగి ఆదర్శంగా నిలవాలని చెప్పారు. పాఠ్యాంశ ప్రణాళికలో భాగంగా విద్యార్థులను వివిధ ప్రదేశాలకు సైతం తీసుకువెళ్తూ వారిలో నూతన ఉత్సాహాన్ని నింపడమే కాకుండా వివిధ ప్రతిభ ఆధారిత పరిక్షల్లో సైతం ఘన విజయం సాధించడమే కాకుండా ప్రోత్సాహం అందిస్తున్నామని చెప్పారు. పాఠశాలలో విద్యార్థులకు వివిధ రకాల కూరగాయలు, జంతువులు, పూలు, పౌష్టికకరమైన ఆహారం తో పాటు సమీప ప్రదేశాల గురించి అవగాహన కలిగించడం జరిగిందని చెప్పారు. వేడుకలలో భాగంగా పాఠశాలను వివిధ రకాల వస్తువులతో చాలా అందంగా అలంకరించారు. విద్యార్థులు ప్రదర్శించి వివిధ నృత్యాలు చాలా ఆకర్షించాయి. విద్యార్థిని, విద్యార్థులు వివిధ ఆకృతులతో విచ్చేసి పండుగ వాతావరణన్ని రెట్టింపు చేయడమే కాకుండా వస్తువుల పట్ల చాలా విశ్రుత సమాచారాన్ని అందజేసి సామాజిక స్పృహకు వన్నె తెచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సెబిస్టియన్ అబ్రహం, ప్రీ ప్రైమరీ ప్రిన్సిపాల్ అనురాధ, ఆర్ట్ టీచర్ జ్యోష్న, శిరీష తో పాటు ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

మక్తల్ ఫిబ్రవరి 17 వాయిస్ టుడే ప్రతినిధి తెలంగాణ రాష్ట్ర సారథి మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు 70వ జన్మదిన వేడుకలను శనివారంమాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డిఆధ్వర్యంలోఘనంగానిర్వహించారు ఈ సందర్భంగాఉదయం 11 గంటలకు వారి నివాసంలో కేకునుకట్ చేశారు. అనంతరం శ్రీ పడమటి ఆంజనేయస్వామి దేవాలయంలో కెసిఆర్ జీవితాంతం ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గుడి ఆవరణంలో అన్నదాన కార్యక్రమాన్ని చిట్టెం రామ్మోహన్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారుఈ కార్యక్రమంలోమాజీ మార్కెట్ చైర్మన్ పి నరసింహ గౌడ్ కె రాజేష్ గౌడ్ మక్తల్ పార్టీ మండల అధ్యక్షులు మహిపాల్ రెడ్డి ఎల్లారెడ్డిమహిపాల్ రాజుల అసిరెడ్డిమ్మాజీ సర్పంచ్ కురువ హనుమంతుమున్సిపల్ కౌన్సిలర్ మొగిలిప్ప పట్టణబిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అమరేందర్ రెడ్డిటిఆర్ఎస్ నాయకులు బండారి ఆనందు అశోక్ కుమార్ గౌడ్ సోమభూపాల్ భూత్పూర్ రాఘవేందర్ రెడ్డిటేకులపల్లి శ్రావణ్ జయ నందు ఎల్లిగళ్ల బాలప వన్నెకారి రాజుతరులు పాల్గొన్నారు.



## కెసిఆర్ జన్మదినం సందర్భంగా ఆర్థిక సహాయం అందేజేసిన సెన్సార్ బోర్డు మెంబర్ రామకృష్ణ గుప్తా



కామారెడ్డి బ్యూరో పిబ్రవరి17 (వాయిస్ టుడే) కామారెడ్డి జిల్లాదేవునిపల్లి గ్రామానికీ చెందిన బిఅర్ యస్ పార్టీ కార్యకర్త మీసాల నితిన్ కుమార్ నవంబర్ నెలలో కామారెడ్డి పట్టణంలోనీ బస్టాండ్ సమీపంలోనీ సి యస్ ఐ చర్చ్ ముందు రోడ్డుప్రమాదం మృతిచెందారు.మృతి చెందిన నితిన్ కుమార్ కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసీఆర్ జన్మదిన శుభా సదర్భంగా ఆర్థిక సహాయం 2,50,000/- అక్షరాల రెండు లక్షల యాభై వేయిల రూపాయలు చెక్కును మృతుడి తండ్రి భూమయ్య కు అందజేసిన బిఅర్ యస్ రాష్ట్ర సీనియర్ నాయకులు, సెన్సార్ బోర్డు మెంబర్ రామకృష్ణ గుప్తా.ఈ కార్యక్రమంలో బిఅర్ యస్ సీనియర్ నాయకులు లక్ష్మీపతి యాదవ్, శ్రీను, లేగ్గేల రాజు తదితరులు పాల్గొన్నారు.

## 26 నుంచి మార్చి 1 వరకు నిర్వహించే ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలను విజయవంతం చేయాలి

### – జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ భార్గవ్ సుధీర్

కామారెడ్డి బ్యురో పిబ్రవరి17 (వాయిస్ టుడే) రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈ నెల 26 నుంచి మార్చి 1 వరకు నిర్వహించే ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలను విజయవంతం చేయవలసినదిగా జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ భార్గవ్ సుధీర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. “మేక్ ఎ రైట్ స్టార్ట్: బికమ్ ఫైనాన్షియల్లీ స్మార్ట్” అనే థీమ్‌పై ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాలు నిర్వహించనున్నామని అన్నారు. ప్రధానంగా ‘పొదుపు, చక్రవడ్డీ శక్తి’ పై విద్యార్థులకు వ్యాస రచన పోటీల తో పాటు స్లోగన్లు, డిజిటల్, సైబర్ భద్రత, పోస్టర్ రూపకల్పన అనే అంశా లపై పోటీలుంటాయని ఆయన వివరించారు. ఈ నెల 19 నుండి 23 వరకు మండల, జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహించి విజేతలను రాష్ట్ర స్థాయికి పంపుతామన్నారు. అదేవిధంగా ఈ నెల 26 న ఆర్థిక అక్షరాస్యత పోస్టర్ ఆవిష్కరణ, 27 న 2 కె రన్ , 28 న ఆర్థిక అక్షరాస్యత శిబిరం, 29 న అన్ని పాఠశాలలు, కళాశాలలో విద్యార్థులతో సమావేశమై ఆర్థిక అక్షరాస్యత ప్రాముఖ్యతపై ప్రసంగాలు, కార్యక్రమాలు ఉంటాయని భార్గవ్ సుధీర్ తెలిపారు. వివరాలకు కలెక్టరేట్‌లోని 221వ గదిలో గల ‘లీడ్ బ్యాంకు కార్యాలయంలో కానీ, lbo.kamareddy@canarabank.comను సంప్రదించవచ్చని ఆయన పేర్కొన్నారు.

## మాచరెడ్డి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు, కార్యనిర్వహాక అధ్యక్షుల నియామకం



కామారెడ్డి బ్యూరో పిబ్రవరి17 (వాయిస్ టుడే) రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారులు మహామ్మద్ షబ్బీర్అలీ మరియు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావు రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మాచారెడ్డి మండల కాంగ్రెస్ అధ్యక్షుడుగా మాలోత్ నౌసిలల్ నాయక్ బంజేపల్లీ, కార్యనిర్వహణ అధ్యక్షుడుగా మినుకురి బ్రహ్మనందరెడ్డి చుక్కపూర్ ను నియమించారు. ఈ సందర్భంగా నౌసిలాల్ మాట్లాడుతూ మాపై నమ్మ ఉంచి మండల అధ్యక్షులుగా నియమించినందుకు షబ్బీర్ అలీ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్ రావు ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేశారు. అలాగే రానున్న ఎన్నికలలో మండల కాంగ్రెస్ బలోపేతానికి కృషిచేసి అత్యధిక మెజారిటీ తీసుకు వస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, బిబిపెట్ మండలఅధ్యక్షుడు సుతారి రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి పోతుగంటి శ్యాంసుందర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాజిరెడ్డి,కొమురయ్య, పొదర్ల రామచంద్రం,శంకర్ నాయక్, స్వామీ నాయక్, శ్రీనివాస్ రెడ్డి,గంగ నర్సయ్య, సంజీవ్ నాయక్, తిరుపతి నాయక్, భన్సి నాయక్, మహేష్, సంతోష్, సుంకపక చంద్రం, నునవత్ శ్రీను నాయక్,ఆంజనేయులు గౌడ్, విష్ణువర్ధన్ రెడ్డి, అలి,సదర్ నాయక్, బోజ్యానాయక్, రవీందర్,రవి, పూలరాజు తదితరులు పాల్గొన్నారు.